తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

03-05-2024

శుక్రవారం

మల్కాజిగిరి

సంపుటి : 01 | సంచిక : 255 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత

jayabherinews@gmail.com

jayabheridaily.com

+91 9391 544 889



## కవితకు మళ్లీ నిరాశే

జయభేరి, న్యూఢిల్లీ, మే 2

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ మళ్ళీ వాయిదా పడింది. దీనిని మరో నాలుగు రోజుల తర్వాతకు అంటే మే 6కు వాయిదా వేస్తున్నట్టు స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి బవేజా తెలిపారు. ఈ నెల 7తో కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగుస్తుంది. ఇప్పుడు దానికన్నా ఒకరోజు ముందే కవిత బెయిల్ మీద రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు ఇవ్వనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ మీద ఈరోజు తుది తీర్పు వెలువడనుంది.

...మిగతాది 2 లో



## కర్ణాటకలో సెక్స్ స్కాండల్ దుమారం

జయభేరి, బెంగళూరు, మే 2

ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గత కొన్ని రోజులుగా కర్ణాటకలో సెక్స్ స్కాండల్ కేసు దుమారం రేగుతోంది. మాజీ ప్రధాని మనువడు, జేడీ(ఎస్) ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మీద లైంగిక ఆరోపణలు వెల్లువెత్తడమే కాకుండా దానికి సంబంధించిన

...మిగతాది 2 లో



## జూలై నుంచి వందే మెట్రో...

జయభేరి, ముంబై, మే 2:

సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లతో భారీ విజయం సాధించిన ఇండియన్ రైల్వే దేశంలో మొదటి వందే మెట్రోను కూడా ప్రారంభించాలని భావిస్తోంది. ఇంట్రాసిటీ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్‌ను మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్టుతో సంబంధం ఉన్న ఓ సీనియర్ అధికారి ఈ విషయం వెల్లడించారు.అన్నీ

...మిగతాది 2 లో



### రెండు రాజ్యాంగాలు తెచ్చింది ఎవరు

# కాంగ్రెస్ కు మోడీ ప్రశ్న

జయభేరి, గాంధీనగర్, మే 2

గుజరాత్‌లోని ఆనంద్‌లో గురువారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్, ఆ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకున్నారు. కాంగ్రెస్ యువకులు రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేస్తున్నారని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ యువరాజు కోసం పాకిస్థాన్‌లో ప్రార్థనలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండేవని ప్రధాని తెలిపారు. కాశ్మీర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కల నెరవేర్చానని మోదీ స్పష్టం చేశారు.మోడీ తన ప్రసంగంలో, బలమైన ప్రభుత్వం ఎవరికి తలవంచదని అన్నారు. భారతదేశం మాత్రమే ప్రపంచ అభివృద్ధిని వేగవంతం చేయగలదని, ప్రపంచంలో ఎన్నో పోరాటాలు జరుగుతున్నాయి. ప్రపంచ మిత్రదేశంగా భారత్ వివాదాలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్‌కు సంబంధించి ప్రత్యేక అంశాలు ఉన్నాయన్న ప్రధాని మోదీ, గతంలో కాంగ్రెస్

...మిగతాది 2 లో

## కాంగ్రెస్ ను రేసులో తెచ్చిన రేవంత్..!



జయభేరి, హైదరాబాద్, మే 2:

రేవంత్ రెడ్డి...ఈ పేరు జాతీయ స్థాయిలో చర్చనీయాంశం అవుతోంది. వ్యూహమో మరేమో కానీ, రిజర్వేషన్లపై కుట్ర జరుగుతుందంటూ బీజేపీకి ఊపిరి ఆడకుండా చేస్తున్నారు. రిజర్వేషన్లపై రేవంత్ వ్యాఖ్యల పుణ్యమా అని బీజేపీ జాతీయ స్థాయి నేతలు కూడా క్లారిటీ ఇవ్వాల్సిన అనివార్యతను క్రియేట్ చేస్తున్నారు. రేవంత్ ఆరోపిస్తున్నట్లుగానే బీజేపీ మరోసారి గెలిస్తే రిజర్వేషన్లను రద్దు చేయనుందా..? అని జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. లోక్ సభ ఎన్నికలు ప్రారంభమైన కొద్ది కాలం కిందటి వరకు బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ వద్ద బలమైన ఆయుధం లేకపోయిందన్నది విశ్లేషకుల మాట. ప్రజాస్వామ్య పరిరక్షణ – భారత్ జోడో అనే నినాదంతో ఎన్నికల ప్రచారం స్టార్ట్ చేసినా అది పెద్దగా జనాల్లోకి వెళ్ళలేదు. ఇదే సమయంలో బీజేపీ మాత్రం పదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రస్తావించకపోగా..మతం పేరిట రాజకీయాలు చేసేలా కాంగ్రెస్ పై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టింది. మైనార్టీ పేరిట మెజార్టీల మనోభావాలను కాంగ్రెస్ తొక్కిపెట్టిందని హిందువుల ఓట్లను పోలరైజ్ చేసేలా వ్యూహం ప్రకారం ముందుకు సాగింది. ఈ క్రమంలోనే బీజేపీకి ముకుతాడు వేసేలా రేవంత్ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి ఉండొచ్చుననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బీజేపీని ఇరుకున పెట్టాలంటే రిజర్వేషన్ల రద్దు అంశమే ప్రధాన ఎజెండా అవుతుందని.. మోడీ, అమిత్ షాలను టార్గెట్ చేస్తూ రేవంత్ విమర్శలు చేస్తుండటంతో రేవంత్ వ్యాఖ్యలకు జాతీయ స్థాయిలో కూడా స్పేస్ దక్కుతోంది. లోక్ సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ కు రేవంత్ ఓ అస్త్రాన్ని ఇచ్చారని.. ఇది కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో మేలు చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజ్యాంగంపై కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ నేతలు మాట్లాడినా రిజర్వేషన్ల రద్దు అంటూ రేవంత్ లేవనెత్తిన ఈ అంశం చుట్టే మూడు, నాలుగు రోజులుగా జాతీయ రాజకీయాలు తిరుగుతుండటం విశేషం.




## గ్రేటర్ లో కాసుల పంట

జయభేరి, హైదరాబాద్, మే 2:

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఇంటి ఓనర్లకు జీహెచ్ఎంసీ ప్రకటించిన ఎర్లీబర్డ్ స్కీమ్ మంగళవారంతో ముగిసింది. ఏప్రిల్ 30లోపు ఇంటిపన్ను కట్టే భవన యజమానులకు ప్రతి ఏడాది మాదిరిగానే పన్నుమొత్తంలో 5% రాయితీని ప్రకటిస్తూ జీహెచ్ఎంసీ చేసిన ప్రకటనకు అదిరిపోయే స్పందనే వచ్చింది. 'ఎర్లీ బర్డ్' పథకం

...మిగతాది 2 లో

## కురుమ సంఘం ఆత్మీయసమ్మేళనం



జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ, కురుమ సంఘం వాసులతో ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న ఈటల రాజేందర్. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మీకు నా గురించి ఎన్ని విషయాలు తెలుసో నాకు అర్థమయ్యింది. మీ గౌరవాన్ని, మీ నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేస్తానని మాట ఇస్తున్నాను. అధికారంలో ఉంటే అణగారిన వర్గాలకు చేతనయినంత సాయం చేసేవాడిని. ఆర్థిక మంత్రిగా ఉన్న కాలంలో హాస్టల్ పిల్లలకు కడుపు నిండా సన్న బియ్యం అన్నం పెట్టించడానికి కృషి చేశాను. అన్ని కులాల వారికి నగరంలో వసతి కల్పించేలా, 78 కులాలకు వసతి గృహాలు కట్టించాను. గొల్ల, కురుమ వర్గాలకు కలిపి గొర్ల స్కీం పెట్టాము. గతంలో లక్ష రూపాయల అప్పుకి, 20 వేలు మాఫీ చేసి, వడ్డీ ఫ్రీ ఉండేది. అప్పట్లో ప్రభుత్వమే గ్యారెంటీ ఉండాలని పట్టుబట్టాము. జీవాలను కాపాడుకోవడం అంత సులువు కాదు. ఎండకు, వానకు, చలికి షెడ్డులు ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. గత ప్రభుత్వంలో

...మిగతాది 2 లో

## ఫోన్ ట్యాపింగ్ నీరు కార్చేశారు

జయభేరి, హైదరాబాద్, మే 2:

ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం

...మిగతాది 2 లో




## వేగంగా ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు

జయభేరి, హైదరాబాద్, మే 2:

రాష్ట్రంలో పెను సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటిదాకా కేవలం పోలీస్ బాసులు, ఉన్నతాధికారులపైనే ఫోకస్ చేసిన స్పెషల్ టీమ్ త్వరలోనే మరో బాంబు పేల్చబోతోంది. పార్లమెంట్ ఎన్నికలు అవగానే స్పెషల్ టీమ్ రాజకీయ నేతలపై ఫోకస్ పెట్టనుంది. ఇప్పటికే పలువురు అధికారులు నాడు రాజకీయ నాయకులు చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతున్నారు. ఈ వ్యవహారాన్ని కేసీఆర్, కేటీఆర్ చాలా తేలిగ్గా తీసుకున్నట్లు కనిపిస్తోంది. ట్యాపింగ్ చేయడం అనేది పోలీసు వ్యవస్థలో భాగమేనని, అందులో ఏ మాత్రం రాజకీయ జోక్యం ఉండదని చెబుతున్నారు. అయితే, మునుగోడు, దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో ఏకంగా టాస్క్ ఫోర్స్ వాహనాలలో డబ్బులు తరలించామని అరెస్టయిన అధికారి వాంగ్మూలం చుట్టూ ఇకపై పోలీసులు ఫోకస్ పెట్టనున్నట్టు తెలుస్తోంది.ఇప్పటిదాకా ఆచితూచి సాగిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు, ఎన్నికల హడావుడి ముగిసిన తర్వాత ఊపందుకునే అవకాశం ఉంది. మొదటి దశ దర్యాప్తు పూర్తయ్యేసరికి రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సందడి మొదలైంది. పోలీసులు ఎన్నికల విధుల్లో తలమునకలయ్యారు. అయితే, ఎన్నికలయ్యాక జరిగే దర్యాప్తు అంతా రాజకీయ

...మిగతాది 2 లో

# పేద భవన నిర్మాణ కార్మికుల.. పారిశ్రామిక కార్మికుల సంగతేంటి?

- కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల పిల్లల కోసం రెండు అవేక్షా డే కేర్ సెంటర్లను ప్రారంభించారు
- COWE భారతదేశం అంతటా 100 అవేక్ష డే కేర్ సెంటర్‌లను తెరవనుంది
- ధనవంతులు, సంపన్నులు, వైట్ కాలర్ కార్మికులు అద్భుతమైన డేకేర్ కేంద్రాలను కలిగి ఉన్నారు. కొన్ని ఐటీ కం పెనీలు తమ పని ప్రదేశంలో డేకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాయి. అప్పుడు పేద భవన నిర్మాణ కార్మికుల, పారిశ్రామిక కార్మికుల సంగతేంటి? వాటికి COWE అవేక్షా డే కేర్ సెంటర్లు సమాధానం.



**జయభేరి, హైదరాబాద్, మే 02 :**

బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల పిల్లల కోసం రెండు అవేక్షా డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేట్ గ్రామంలో మై హోమ్ అపాస్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లో ఒకటి ప్రారంభించబడింది. మరొకటి సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని మన్మోల్ గ్రామంలోని MHC విపిన రెసిడెన్షియల్‌లో ఉంది. మై హోమ్ అపాస్ సెంటర్‌ను మాస్ మ్యూచువల్ ఇండియా హెడ్ రవికిరణ్ తంగిరాల, ప్రోగ్రెస్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వీపీ రంగారెడ్డి, A.S.శ్రీనివాస్‌రావు, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, మై హోమ్ కన్స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ ప్రారంభించారు.
మై హోమ్ విపిన కేంద్రాన్ని మై హోమ్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ జె.రాము రావు, శ్రీమతి J. మేఘనరావు, మేరు ఇంటర్నేషనల్ స్కూల్స్ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రారంభించారు. COWE సభ్యులు ఉమా ఘూర్కా, మధు త్యాగి, ఆర్తీ పాటిల్, జ్యోత్సనా చెరువు, రామ తిరుమారెడ్డి, దర్పణ, ప్రకృతి రావు తదితరులు పాల్గొన్నారు. ఈ రెండు కేంద్రాలు నిర్మాణ కార్మికుల కోసం ప్రారంభించబడినాయి. ఇవి రెండవ, మూడవ డే కేర్ సెంటర్లు. మొదటిది ఈ సంవత్సరం ప్రారంభంలో మై హోమ్ నిషాదాలో ప్రారంభించబడింది.
ఏ నిర్మాణ ప్రాజెక్టుకైనా నిర్మాణ కార్మికులే వెన్నెముక అని రామురావు అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు క్రెష్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో పడ్డాం. మేము ఈ కారణానికి లోతుగా కట్టుబడి ఉన్నాము. భారత దేశం అంతటా 100 కేంద్రాలను తెరవాలనుకుంటున్నామని కోవే తెలిపిందని, అయితే తెలంగాణలోనే 100 కేంద్రాలు అవసరం కావచ్చునని రాము రావు అభిప్రాయపడ్డారు. వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
My Home Infrastructures Pvt Ltd రాష్ట్రంలో నిర్మాణ కార్మికుల పిల్లల కోసం డే కేర్ సెంటర్లను ప్రారంభించిన మొదటి రియల్ ఎస్టేట్ కంపెనీ. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీమతి జె.మేఘనరావు తెలిపారు. ఇది ఉచిత సేవ. మేఘన మేరు ఇంటర్నేషనల్ స్కూల్ పాఠ్యాంశాల రూపకల్పనలో అవేక్షతో కలిసి పనిచేయాలని తన కోరికను కూడా వ్యక్తం చేసింది.
రవికిరణ్ తంగిరాల మాట్లాడుతూ... అవేక్ష డే కేర్ సెంటర్ ఒక అద్భుతమైన చొరవ అని, పారిశ్రామిక కార్మికులకు సాధికారత కల్పించడంలో ఎంతో కృషిచేస్తుందన్నారు. ఈ విషయంలో COWE చేస్తున్న కృషిని రంగారెడ్డి కూడా అభినందించారు. ప్రపంచమంతా మహిళా సాధికారత గురించి మాట్లాడుతుండగా, COWEలో మహిళలు ఇతర మహిళలకు సాధికారత కల్పిస్తున్నారని తెలుసుకోవడం చాలా అద్భుతంగా ఉందని శ్రీనివాసరావు అన్నారు.
COWE ఇండియా ఇప్పటివరకు వివిధ పరిశ్రమలలో 12 అవేక్ష డే కేర్ సెంటర్‌లను ప్రారంభించింది. ఇప్పుడు రెండు కేంద్రాల జోడింపుతో మొత్తం కౌంట్ 14కి చేరుకుంది. మొదటి దశలో మొత్తం 20 కేంద్రాలను తెరవాలని COWE లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్తులో ఇది భారతదేశం అంతటా 100 కేంద్రాలను తెరవాలనుకుంటున్నట్లు COWE వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన ఉమా గూర్ఖా తెలిపారు. ధనవంతులు, సంపన్నులు, వైట్ కాలర్ కార్మికులు అద్భుతమైన డేకేర్ కేంద్రాలను కలిగి ఉన్నారు. కొన్ని ఐటీ కంపెనీలు తమ పని ప్రదేశంలో డేకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాయి. అప్పుడు పేద భవన నిర్మాణ కార్మికుల మరియు పారిశ్రామిక కార్మికుల సంగతేంటి? వాటికి COWE అవేక్షా డే కేర్ సెంటర్లు సమాధానం.
అవేక్ష అనేది కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (COWE ఇండియా) ద్వారా ప్రారంభించబడిన జాతీయ ప్రాజెక్ట్, ఇది కేవలం తెలంగాణకే పరిమితం కాదు. తెలంగాణలో 20 కేంద్రాలను పూర్తి చేసిన తర్వాత, భారతదేశం అంతటా అవేక్ష కేంద్రాలు ఉండాలనేది మా దృష్టి అని ఉమా గూర్ఖా తెలియజేశారు. అవేక్ష, అంటే 'జాగ్రత్త వహించడం' అనేది పారిశ్రామిక కార్మికుల పిల్లలకు, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో మరియు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ఉద్దేశించిన డేకేర్ సౌకర్యం.
తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ, MD TSIIC, DMD SIDBI ఆశీస్సులతో COWE విజయవంతంగా 2022 మే 10న ప్రారంభించబడింది, జీడిమెట్ల, చెర్లపల్లి, ఉప్పల్, కాళ్లకల్‌లోని పారిశ్రామిక ప్రాంతాలలో ఒక్కొక్కటి 4 అవేక్ష డేకేర్ సెంటర్‌లు మొదటి స్థానంలో నిలిచాయి. ఆ తర్వాత మరో నాలుగు కేంద్రాలు, మౌలాలి పాశమైలారం, జీనోమ్ వ్యాలీ, కోకాపేట్‌లోని మై హోమ్ నిషాదలో ఒక్కొక్కటి ప్రారంభించబడ్డాయి. మార్చిలో నాలుగు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పుడు మరో రెండు తెరుచుకున్నాయి. వీటితో మొత్తం 14 కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటి వరకు 12 కేంద్రాల ప్రభావంతో 200 మంది చిన్నారులు లబ్ధి పొందారు. 150 మంది తల్లులకు పని చేసే అధికారం కల్పించారు. ఇప్పటివరకు గృహనిర్మాతలుగా ఉన్న మహిళలు ఇప్పుడు అవేక్షలో 25 మంది ఉన్నారు. చాలా మంది మహిళలు ఆర్థికంగా సాధికారత పొందారు. వీరిలో 60% మంది ఈ సదుపాయం కారణంగా మొదటి సారి ఉద్యోగాలను చేపట్టవచ్చు.
అంతేకాకుండా, పిల్లల క్రమశిక్షణ మరియు సృజనాత్మకత తీవ్రంగా అభివృద్ధి చెందాయి. రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి కేంద్రాలు CCTVతో అమర్చబడి ఉంటాయి. పసిబిడ్డలు రోజంతా తమ బసను ఆస్వాదించడానికి ప్రోత్సహించే ఆనందకరమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన సౌకర్యాలు అందించబడ్డాయి.
ప్రతి డేకేర్ సెంటర్ 500 నుండి 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 2030 మంది పిల్లలను చూసుకునేలా పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. ఒక్కో కేంద్రంలో కోఆర్డినేటర్, సీనియర్ కేర్‌టేకర్, జూనియర్ కేర్‌టేకర్ ముగ్గురు సిబ్బంది ఉంటారు. ఒక విజిలెన్స్ బృందం, మానిటరింగ్ CC ఫుటేజీ, అర్హత కలిగిన శిక్షకులు, సిస్టమ్స్ ఆడిటర్లు అత్యుత్తమ ప్రమాణాలు నిర్వహించబడుతున్నాయని నిర్ధారిస్తారు. సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలను సులభతరం చేయడం ద్వారా, వారిని విజయవంతమైన వ్యవస్థాపకులుగా చేయడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించడం COWE లక్ష్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని COWE శ్రామిక మహిళలకు, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మద్దతునిచ్చే కొత్త ఆలోచనను రూపొందించింది. దీని ఫలితంగా అవేక్ష డేకేర్ సెంటర్లు ప్రారంభించబడ్డాయి, పారిశ్రామిక కార్మికులు, కార్మికుల పేద పిల్లలకు ఉచిత డేకేర్ అందించే సౌకర్యం, తద్వారా మహిళలు తమ ఉద్యోగాలు, ఆర్థిక స్వాతంత్ర్యంపై దృష్టి పెట్టవచ్చు.







## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖ ఉద్యోగులు ఈరోజు నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ని సాదరంగా కలిసి సుమారు పది నెలలుగా పాసై పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ బకాయలు, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ విడుదల చేయటం లేదని తెలిపారు. మే, జూన్ మాసంలో పిల్లల పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, కాలేజ్ అడ్మిషన్లు, ఇతర అత్యవసర పనులకి డబ్బు అవసరమైనందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. టీఎన్జీఎస్ యూనియన్ కి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని, ఉద్యోగులు అధైర్య చెందవలసిన అవసరం లేదని, సమస్యలు వెంటనే పరిష్కరించబడతాయని డా.ముజిబ్ తెలిపారు.

## రాబోయే మూడు రోజులలో తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు

**జయభేరి, హైదరాబాద్ మే 2**

;తెలుగు రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుండి దక్షిణ తమిళనాడు వరకు తెలంగాణ, రాయలసీమ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. రాబోయే మూడు రోజులలో అనుకూల వాతావరణ పరిస్థితులను తీసుకురావచ్చని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. తాజా వాతావరణ సూచన ప్రకారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.గురు, శుక్ర, శనివారాల్లో ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాంలో కొన్ని ప్రాంతాలలో ఉరుములు గంటకు 4050 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని సమాచారం. పొడి వాతావరణం అంచనా, గురు, శుక్రవారాల్లో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఏకాంత ప్రదేశాలలో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది, ఆ తర్వాత శనివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.



## విద్యార్థులకు అభినందనలు

**జయభేరి, మేడ్చల్:**

పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని రాజబొల్లారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సత్తా చాటింది. ప్రభుత్వ పాఠశాల 73 శాతం ఉత్తీర్ణతతో ప్రైవేటుకు దీటుగా నిలిచింది. విద్యార్థిని కళ్యాణి 8.5 జీపీఏ సాధించి పాఠశాల టాపర్గా నిలువగా పలువురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



## కారు గుర్తుకే ఓటేద్దాం.. బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం...

- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**జయభేరి, కత్బుల్లాపూర్ :**

మల్కాజిరి పార్లమెంట్ కత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కార్పొరేటర్ జ్యోతి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె డాక్టర్ మౌనిక రెడ్డి పాల్గొన్నారు. కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె డా. మౌనిక రెడ్డి తన తండ్రి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## దమ్మాయిగూడ బీఆర్ఎస్ నాయకులు రాజీనామా



**జయభేరి, దమ్మాయిగూడ :**

బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి దమ్మాయిగూడ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ పావణి నరేందర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ గుప్తా కండువా కప్పి ఆహ్వానించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ పావణి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ గుప్తా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గం లో రోజుకు కాంగ్రెస్ పార్టీ కి ఆదరణ పెరుగుతుందని, మల్కాజిగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, యూత్ సోమేశ్, ప్రసాద్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్, ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, ప్రసాద్ గౌడ్, దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

- శామీర్ పేట్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలన అధికారి ప్రియాంక శుక్ల



**జయభేరి, మే 2:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలన అధికారి ప్రియాంక శుక్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో కల్పిస్తున్న వసతులపై అక్కడి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఓటర్ స్లిప్ ల పంపిణీ గురించి బి ఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని వారు కోరారు. అదేవిధంగా సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తాసిల్దార్ యాదగిరి రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.





# పుష్కర విధులు ఎన్ని? వాటి ప్రాముఖ్యత ఏంటి?

పుష, పుష్టౌ అనే ధాతువు నుండి ఏర్పడిన శబ్దము పుష్కరము. పుష్కరం అంటే పోషించేటటువంటిదని ఒక అర్థం. మానవుడు తాను తెలిసికాని తెలియక కాని తమ ప్రారబ్ధంగా వచ్చిన పాప కర్మలను నశింపచేసుకోవడానికి ఈ జన్మలో పుణ్యాన్ని సంపాదించుకోవడానికి పుష్కరాలు ఒక అద్భుతమైనటువంటి అవకాశం. అటువంటి పుష్కరాలలో ఆచరించవలసినటువంటి విధులు పుష్కర స్నానం, పుష్కర దానం, జపం, తపం, హోమం, శ్రాద్ధకర్మలు.

**పుష్కర స్నానం**

పుష్కర స్నానాన్ని ఓ పవిత్రకార్యంగా భావించాలే కానీ మురికిని వదిలించుకునే అభ్యంగనంగా కాదు. అందుకే శుభ్రమైన దుస్తులతో , సంకల్పం చెప్పుకొని మూడు మునకలు వేయాలి. నదిలో నలుగురూ స్నానం చేస్తున్న చోట బట్టలు తుకుతూ, సబ్బు రాసుకుంటూ ఉంటే అది పుష్కర స్నానం అనిపించుకోదు. స్నానం ఆచరిస్తున్న సమయంలో ఇష్టదైవాన్ని స్మరించుకోవాలి.
జీవకోటి దాహార్తిని తీరుస్తున్న నదీమ తల్లికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. స్నానం పూర్తయిన తర్వాత నర్మదాదేవికి, త్రిమూర్తులకు, బృహస్పతికి, పుష్కరుడికి, సప్తరుషులకు, అరుంధతికి అర్ఘ్యం అందించడం విధి. పితృదేవతలకు కూడా నీరు వదిలి బయటికి వచ్చిన తర్వాత విభూది, కుంకుమలు అద్దుకోవాలి. అప్పై తీరం సమీపంలో ఉన్న ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకోవాలని చిల కమర్తి తెలిపారు.

**పుష్కర దానం**

పుష్కరాలు జరిగే 12 రోజులలో రోజుకో తరహా దానం చేయాలని పెద్దలు సూచి స్తున్నారు. ఉదాహరణకు తొలి రోజు బంగారం, వెండి, ధాన్యం, భూమి దానం చేస్తే మహారాజ యోగం దక్కుతుంది. రెండో రోజు వస్త్రాలు, గోవులు, ఉప్పు, రత్నాలు దానం చేస్తే స్వర్గలోక ప్రాప్తి లభిస్తుందనీ ఇలా రోజుకొక దానాన్నీ దాని వల్ల కలిగే ఫలితాలనూ సూచించారు. సాయం చేయాలనీ, సంపదను సాటివారితో పంచుకోవాలనీ సూచించే సంప్రదాయానికి ప్రతిరూపంగా ఈ విధులను భావించవచ్చునని చిలకమర్తి తెలిపారు.

**శ్రాద్ధకర్మలు**

పెద్దలను తలుచుకునేందుకు, వారి పట్ల కృతజ్ఞత చాటేందుకు, వారి ఆశీస్సు లు తీసుకునేందుకు పుష్కరాలు ఓ మంచి సందర్భం. పుష్కర సమయంలో గతించిన పెద్దలకు శ్రాద్ధకర్మలు చేస్తే వారికి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయి. వంశం వృద్ధి చెందుతుందని నమ్మకం. పిండ ప్రదానం చేయ లేనివారు నువ్వులు, నీళ్లతో తర్పణాలు విడిస్తే సరిపోతుందని పెద్దల మాట.
మాతాపితరులు మరణించిన తిథి రోజున శ్రాద్ధకర్మ చేస్తే మరీ మంచిది. కేవలం గతించిన మన పెద్దలకే కాదు... సమీప బంధువులకు, స్నేహితులకు, ఆత్మీయు లకు కూడా పిండ ప్రదానం చేయవచ్చును. అంతేకాదు పుష్కరుడితోపాటు సకల దేవతలు కొలువుండే ఈ సమయంలో ఆ నీటిని కొంత ఇంటికి తెచ్చు కుని వాటిని సంప్రోక్షణ కోసం వాడుకోవడం అనవాయితీ. పుష్కరాలు జరిగే నదీ తీరాన భజనలు, కీర్తనలతో భక్తులు నదీమ తల్లిని కొలుచుకోవడమూ, నదికి వాయినాలు సమర్పించుకునే ఆచారమూ కొన్ని ప్రాంతాల్లో ఉంటుందని చిలకమర్తి తెలిపారు.

**జపం, తపం**

పుష్కర నది ప్రవాహ ప్రాంతంలో జపతపాలు ఆచరించేటటువంటి వారికి విశేషమైనటువంటి పుణ్యఫలం లభిస్తుంది. పుష్కరాలు జరిగేటటువంటి నదీ పరివాహక ప్రాంతంలో పంచాక్షరీ, అష్టాక్షరీ వంటి మంత్రాలను జపించడం, విష్ణు సహస్రనామం వంటివి పారాయణం చేయటం వలన విశేషమైనటువంటి పుణ్యఫలం లభిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పంచాంగకర్త బ్రహ్మశ్రీ చిలక మర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ తెలిపారు.





# రైజర్స్ అదుర్స్..

## ఆఖరి బంతికి హైదరాబాద్ ఉత్కంఠ విజయం

రాణించిన నితీశ్, భువనేశ్వర్

సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. సొంత ఇలాఖాలోరాజస్థాన్ రాయల్‌స్‌ను చిత్తు చేస్తూ ప్లేఆఫ్స్ రేసులో ముందంజ వేసింది. వరుసగా రెండు ఓటములతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్..రాయ ల్‌స్‌తో మ్యాచ్‌లో సత్తాచాటింది. నితీశ్‌కుమార్‌రెడ్డి, హెడ్ అర్ధసెంచరీలతో పోరాడే స్కోరు అందుకున్న హైదరాబాద్.. రాజస్థాన్‌ను ఆఖరి బంతికి కట్టడి చేసి అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకుంది. జైస్వాల్, పరాగ్ అర్ధసెంచరీలతో రాణించినా..రాయల్స్ గెలుపు వాకిట పరుగు తేడాతో బోల్తా కొట్టింది. రాజ స్థాన్‌పై విజయంతో హైదరాబాద్..ప్లేఆఫ్స్ రేసులో ముందడుగు వేసింది. ఐపీఎల్‌లో మరోమారు పోరు అభిమానులను కట్టిపడేసింది. గురువారం ఉప్పల్ స్టేడియంలో ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 1 పరుగు తేడాతో రాజస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. తొలుత నితీశ్‌కుమార్‌రెడ్డి(42 బంతుల్లో 76 నాటౌట్, 3 ఫోర్లు, 8సిక్స్‌లు), హెడ్(58) బ్యాటింగ్‌తో హైదరా బాద్ 20 ఓవర్లలో 2013 స్కోరు చేసింది. అవేశ్‌ఖాన్ (239) ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనలో రాజస్థాన్ 20 ఓవర్లలో 2007 స్కోరు చేసింది. పరాగ్ (77), జైస్వాల్ (67) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. భువనేశ్వర్ (341) మూడు వికెట్లు తీయగా, కమిన్స్, నటరాజన్ రెండేసి వికెట్లు తీశారు. భువనేశ్వర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**నితీశ్ అదుర్స్ :** తొలుత టాస్ గెలిచిన సన్‌రైజర్స్ తమకు అనుకూలమైన బ్యాటింగ్ వైపు మొగ్గుచూ పింది. బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్ మొదటి బంతికే హెడ్ ఔటయ్యే ప్రమాదం నుంచి బయట పట్టాడు. భారీ షాట్ ఆడబోయిన అభిషేక్(12).. జురెల్‌కు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత హెడ్‌కు నితీశ్‌కుమార్‌రెడ్డి చక్కని సహకారం అందించాడు. మందకోడిగా సాగుతున్న ఇన్నింగ్‌స్‌లో బౌల్ట్ బౌలింగ్‌లో హెడ్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. చాహల్ వేసిన ఇన్నింగ్స్ 13వ ఓవర్లో నితీశ్‌కుమార్ 6, 4, 6, 4 కొట్టడంతో ఏకంగా 21 పరుగులు వచ్చాయి. బౌలింగ్ మార్పుగా వచ్చిన అవేశ్‌ఖాన్.. 15వ ఓవర్‌లో సిక్స్‌తో ఊపు మీద కనిపించినా..రెండు బంతుల తేడాతో క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..నితీశ్ చక్కని పరిణితి కనిబరిచాడు. అశ్విన్ ఇన్నింగ్స్ 16వ ఓవర్లో 30 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్న నితీశ్.. వరుసగా రెండు సూపర్ సిక్స్‌లతో స్కోరుబోర్డుకు ఊపుతె చ్చాడు. హెడ్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన క్లాసెన్ సుడిగాలి ఇన్నింగ్‌స్‌తో ఆకట్టుకున్నాడు.

**పరాగ్, జైస్వాల్ విజృంభణ :** 202 పరుగుల లక్ష్యఛే దనలో రాజస్థాన్‌కు ఆదిలోనే కోలుకోలేని ఎదురుదె బ్బ తగిలింది. భువనేశ్వర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవ ర్లలోనే ఓపెనర్ బట్లర్(0), కెప్టెన్ శాంసన్(0) కనీసం పరుగుల ఖాతా తెరువకుండానే పెవిలియన్ చేరాడు. ఇన్నింగ్‌స్‌ను చక్కదిద్దే బాధ్యతను భుజానేసుకున్న పరాగ్.. జైస్వాల్‌తో కలిసి స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. 10 ఓవర్లు ముగిసేసరికి రాయల్స్ 2 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని నటరాజన్ 14వ ఓవర్లో జైస్వాల్‌ను ఔట్ చేయడం ద్వారా 134 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. కమిన్స్ వేసిన ఇన్నింగ్స్ 16వ ఓవర్లో పరాగ్.. జాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో రైజర్స్ తిరిగి పోటీలోకి వచ్చింది. ఈ క్రమంలో నటరాజన్ వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్లో హెట్‌మైర్(13) కూడా ఔట్ కావడంతో రాయల్స్ ఇబ్బందుల్లో పడింది. రెండు బంతుల తేడాతో జురెల్(1) కూడా ఔట్ కావడంతో రైజర్స్ గెలుపు గాడిలోకి వచ్చింది.

**ఆఖరి ఓవర్ డ్రామా**

భువనేశ్వర్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో విజయా నికి 13 పరుగుల అవసరమైన దశలో రోవ్‌మన్ పావెల్ రెండో బంతికి ఫోర్ బాదాడు. ఆఖరి బంతికి రెండు పరుగులు చేస్తే గెలుపు ఖాయమన్న స్థితిలో పావెల్‌ను భువీ వికెట్ల ముందు ఎల్బీడబ్ల్యూగా దొరక బుచ్చుకున్నాడు. దీంతో పరుగు తేడాతో హైదరాబా ద్..రాజస్థాన్‌పై ఉత్కంఠ విజయం సాధించింది.

**సంక్షిప్త స్కోర్లు**

హైదరాబాద్: 20 ఓవర్లలో 2013(నితిశ్‌కుమార్ 76 నాటౌట్, క్లాసెన్ 42 నాటౌట్, అవేశ్‌ఖాన్ 239, సందీప్‌శర్మ 131),
రాజస్థాన్: 20 ఓవర్లలో 2007(పరాగ్ 77, జైస్వాల్ 67, భువనేశ్వర్ 341, కమిన్స్ 234).



# యవ్వనం పదిలం!

వయసు పెరిగేకొద్దీ అనుభవం ఇనుమడిస్తుంది. కానీ, శారీరకంగా కొన్ని మార్పులు జరుగుతుంటాయి. కండ్ల కింద క్యారీ బ్యాగులు వస్తాయని కొందరికి భయం. బుగ్గలు జారిపోతాయని ఇంకొందరిలో అనుమానం! జుట్టు నెరిసిపోతుందని కంగారు పడుతుంటారు మరికొందరు. పెరిగిన వయసు కనిపించకుండా మేకప్‌ను నమ్ముకుంటుంటారు. అయితే, సరైన డైట్ ఫాలో అయితే... వయసుతో వచ్చే శారీరక మార్పులను కొంతవరకు నియంత్రించవచ్చు. యవ్వనాన్ని మరికొంత కాలం కాపాడుకోవచ్చు.

బ్లూబెర్రీలు యాంటీ ఏజింగ్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం నిగారించే లా చేస్తాయి. శారీక మార్పులను అధిగమించేందుకు దోహదపడతాయి.
చిలగడదుంప, క్యారెట్, గుమ్మడికాయల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇవి వయసు కారణంగా శరీరంలో వచ్చే మార్పులను నియంత్రిం చడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. చర్మాన్ని పట్టులా ఉంచుతాయి. కండ్లలో కాంతి తగ్గకుండా చూస్తాయి.
ఆకుకూరలు రెగ్యులర్‌గా తినడం వల్ల ముఖవర్చస్సు తగ్గకుండా ఉంటుంది.
కీరదోస కూడా యాంటీ ఏజింగ్ ఫుడ్. ఇందులో నీరు ఎక్కువగా ఉండటం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది.
ప్రతిరోజూ పాలలో గుప్పెడు బాదం నానబెట్టుకొని తింటే... యవ్వనం నిత్య నూతనంగా మారుతుంది.
విటమిన్ సి అధికంగా ఉండే బ్రకోలీ తింటే చర్మంపై ముడతలు మాయమవుతాయి. చర్మం పొడిబారే సమస్య దరిచేరదు.
యాంటీఏజింగ్‌కు సాల్మన్ చేపలు బాగా పనిచేస్తాయి. వీటిని తినడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.






# డీజే టిల్లు జోడీగా..

అగ్ర కథానాయిక పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్ట్రీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను ఎంపిక చేసినట్లు తెలిసింది. డీజే టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాల్లో కథానాయిక పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడో భాగంలో పూజ హెగ్డేను కథానాయికగా తీసుకోబోతున్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

# శ్రీదేవి లగ్జరీ ఇల్లు..

అలనాటి అందాల తార శ్రీదేవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్, బాలీవుడ్‌లో స్టార్ నటిగా ఎదిగి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక చెన్నైలో శ్రీదేవికి విలువైన ఆస్తులు ఉన్న విషయం తెలిసిందే. ఆ ఆస్తుల్లో ఓ విలాసవంతమైన ఇల్లు కూడా ఉంది. నిర్మాత బోనీ కపూర్‌తో వివాహం అనంతరం తొలిసారి ఈ ఇంటిని శ్రీదేవి కొనుగోలు చేశారు. శ్రీదేవి నటిగా తన కెరీర్‌లో బిజీగా ఉన్న టైంలో చెన్నైలోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చేది. ఎంతో ఖరీదైన, ఎన్నో విశేషాలు కలిగిన ఆ ఇంట్లో ఇప్పుడు మనం నివసించే అవకాశం వచ్చింది. ఆశ్చర్యపోతున్నారా..? మీరు విన్నది నిజమే. శ్రీదేవి నివసించిన ఆ విలాసవంతమైన మాన్షన్‌ను ఇప్పుడు రెంట్‌కు ఇవ్వనున్నారు. ఇందులో ఇద్దరు అతిథులకు మాత్రమే అవకాశం ఉంటుంది. వారికి ఒక బెడ్‌రూమ్, ఒక బాత్రూమ్ యాక్సెస్ లభిస్తుందని రెంటల్ సంస్థ వెల్లడించింది. ఈ ఇంటి కోసం బుకింగ్స్ మే 12వ తేదీన ప్రారంభం కానున్నట్లు సదరు సంస్థ తెలిపింది. కేవలం ఒక రోజు రాత్రి స్టే చేసే ఆప్షన్ కూడా ఉన్నట్లు తెలిపింది. ఈ ఇంట్లో ఉండే వారికి దక్షిణాది వంటకాలను కూడా రుచి చూసే అవకాశం ఉంటుందని పేర్కొంది. 2018లో శ్రీదేవి మరణించిన తర్వాత ఆ భవనాన్ని పునరుద్ధరించే బాధ్యతను బోనీ కపూర్ తీసుకున్నాడు. 2022లో జాన్వీ కపూర్ ఈ ఇంటి హోమ్ టూర్ చేసి వోగ్ ఇండియా యూట్యూబ్ ద్వారా అభిమానులకు పరిచయం చేసింది. హోమ్ టూర్ ద్వారా ఆ ఇంటి విశేషాలను పంచుకుంది. ఆ వీడియోలో ఇంద్రభవనం లాంటి ఆ ఇంట్లో ఎక్కువగా పెయింటింగ్స్ కనిపించాయి.



# హరిహర వీరమల్లు సందడి షురూ..

దొరల్ని కొట్టి, పేదలకు పెట్టే రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. 'ధర్మంకోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. ఇది పవన్‌కల్యాణ్ నటిస్తున్న తొలి జానపద చిత్రం కావడం విశేషం. జాగర్లమూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో ఈ చిత్రం ఇప్పటికే 75శాతం పూర్తయింది. కాగా, మిగతా భాగాన్ని ఈ చిత్ర నిర్మాత ఏఎం రత్నం తనయుడు, దర్శకుడు అయిన జ్యోతికృష్ణ.. క్రిష్ పర్యవేక్షణలో పూర్తిచేయనున్నట్టు గురువారం టీజర్ విడుదల సందర్భంగా మేకర్స్ ప్రకటించారు. పవన్‌కల్యాణ్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా నిర్మిస్తున్నట్టు వారు తెలియజేశారు. తొలి భాగానికి చెందిన టీజర్‌ని గురువారం విడుదల చేశారు. 17వ శతాబ్దం నాటి కథగా రూపొందుతోన్న ఈ చిత్రం కోసం అప్పటి చార్మినార్, ఎర్రకోట, మచిలీపట్నం ఓడరేవు.. వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో నిర్మించారు. వీరమల్లుగా పవన్‌కల్యాణ్ సాహసాలు ఈ సినిమాలో హైలైట్‌గా నిలువనున్నాయని టీజర్ చెప్పకనే చెబుతున్నది. టీజర్‌లోని బలమైన సంభాషణలు, అద్భుతమైన విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేశాయి. మొఘల్ చక్రవర్తిగా బాబీడియోల్ నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. ఈ ఏడాది చివర్లో విడుదల కానున్న ఈ చిత్రంలో నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా పతేహి తదితరులు ఇతర తారాగణం. ఈ చిత్రానికి కెమెరా: జ్ఞానశేఖర్, వి.ఎస్. మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం.కీరవాణి.





# వార్ వన్ సైడే..

2024లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులే కాకుండా ప్రేక్షకులు సైతం ఎదురుచూస్తున్న చిత్రం దేవర. ఎన్టీఆర్ , కొరటాల శివ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండగా.. ఈ చిత్రంలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా వస్తున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మూవీ నుంచి సర్‌ప్రైజ్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ బర్త్ డే (మే 20) కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంచ్ అవ్వనున్నట్లు టాక్. కాగా దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమాతో తారక్ సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్నట్లు తెలుస్తుంది. దసరా కానుకగా ఈ మూవీ వస్తుండగా.. దేవరకు పోటీగా చుట్టుపక్కల ఏ మూవీ లేకపోవడం విశేషం. ఇంతకుముందు నాగచైతన్య తండేల్ సినిమా కూడా దసరా బాక్సాఫీస్ బరిలో దిగుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ మళ్లీ రేసు నుంచి తప్పుకున్నారు. అయితే ఆరేళ్ల తర్వాత తారక్ సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతుండడంతో దేవరకు భారీగా కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. తారక్ చివరిగా అరవింద సమేత సినిమాతో సోలోగా బాక్సాఫీస్ ముందుకు వచ్చాడు. 2018లో త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 2019 నుంచి 21 వరకు ఎన్టీఆర్ సినిమాలే రిలీజ్ కాలేదు. ఇక తర్వాత 2022లో రామ్ చరణ్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాడు. మళ్లీ 2023లో ఏ సినిమా రిలీజ్ కాలేదు. ఇప్పుడు 2024లో అంటే దాదాపు ఆరేళ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా వస్తున్నాడు.

# నోట్ల కట్టల కంటైనర్‌తో 'కుబేర'..

'కుబేర' అనే పేరుకి తగ్గట్టుగా, కంటైనర్ నిండా నోట్ల కట్టలు. దాని ఎదురుగా వర్షంలో గొడుగుతో నాగార్జున. ఫస్ట్ లుక్‌లోనే సినిమాపై, అందులోని నాగార్జున పాత్రపై ఆసక్తి రేకెత్తేలా చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల. ఈ లుక్‌లో నాగ్ స్టైలిష్‌గా, కాస్త ఏజ్‌డ్‌గా కనిపిస్తున్నారు. 'కుబేర' అన్న టైటిల్‌కి సరిగ్గా సరిపోయేలా ఉంది నాగ్ స్టిల్. ధనుష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో నాగార్జునది ప్రత్యేక పాత్ర అని గతంలో వార్తలొచ్చాయి. కానీ ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే టైటిల్‌రోల్ నాగార్జునే చేసినట్టు అనిపిస్తున్నది. ఏదేమైనా నాగార్జున లుక్ మాత్రం ఆయన అభిమానులు మెచ్చేలా ఉందని చెప్పక తప్పదు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి, నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com